ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 22.12.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఫార్ముల ఈ రేస్ కేసుపై ధర్యాప్తును అవినీతి నిరోధక శాఖ వేగవంతం చేసింది.
2. పోలింగ్ కు సంబంధించి సీసీ టీవీ ఫుటేజీని, వెబ్ క్యాస్టింగ్ రికార్డులను తనిఖీ చేయడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించింది.
3. రాష్ట్రంలో యాసంగి సీజన్ నుంచి వ్యవసాయ యాంత్రికరణ పథకాన్ని తిరిగి ప్రారంభిస్తారు.
4. పోలీస్ స్టేషన్, ఆసుపత్రి, న్యాయ సహాయం మహిళలకు ఒకే చోట అందే భరోసా కేంద్రాన్ని డీజీపీ జితేందర్ ఈ రోజు కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో ప్రారంభించారు.

----------------------------------

**ఫార్ముల ఈ-రేసు**

ఫార్ముల ఈ-రేసు కేసు దర్యాప్తులో అవినీతి నిరోధకశాఖ వేగం పెంచింది. దర్యాప్తునకు అవసరమైన దస్త్రాలు, సంబంధిత ధ్రువపత్రాలను సేకరిస్తోంది. మరోవైపు ఫెమా, నిధుల మళ్లింపు కేసు నమోదు చేసిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ రేపటి నుంచి తన విచారణ మొదలు పెట్టనుంది. ఫార్ముల ఈ-రేసు నిర్వహణ

పేరుతో 54 కోట్ల రూపాయలను విదేశీ సంస్థకు చెల్లించారని, ఈ ప్రక్రియలో నిబంధనలు పాటించలేదని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ఇచ్చిన ఫిర్యాదుతో ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. విదేశీ సంస్థకు నిధులు చెల్లించినప్పటికీ రిజర్వు బ్యాంకు అనుమతి తీసుకోకపోవడం ఫెమా ఉల్లంఘన కిందికే వస్తుందని, దాంతో పాటు నిధుల మళ్లింపు జరిగినట్లు కూడా అనుమానిస్తున్న ఈడీ అధికారులు పీఎంఎస్ఏ చట్టం కింద కూడా కేసు నమోదు చేశారు. ఏసీబీ కేసుపై మాజీ మంత్రి తారక రామారావు హైకోర్టును ఆశ్రయించగా ఆయనను ఈ నెల 30 వరకు అరెస్టు చేయవద్దని కోర్టు ఆదేశించింది.

**(DESK)**

---

**ఎన్నికలు**

ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైన తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం మార్పులు చేసింది. ఇక నుంచి పోలింగ్ కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని వెబ్ క్యాస్టింగ్ రికార్డులను అభ్యర్థులకు చెందిన వీడియో రాకార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. పోలింగ్ బూతులలోని సీసీటీవీ కెమెరాల తనిఖీ వల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతుందని అందుకే నిషేధం విధించామని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి.

**డెస్క్**

------------------------------

**యాంత్రీకరణ**

తెలంగాణలో నిలిచిపోయిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని యాసంగి సీజన్ నుంచి తిరిగి ప్రారంభించేందుకు వ్యవసాయ శాఖ సన్నాహాలు చేస్తోంది. త్వరలో రైతులకు అవసరమైన రాయితీ పరికరాలు, యంత్రాలను ఈ పథకం కింద అందించాలని ప్రణాళిక రూపొందిస్తోంది. రాష్ట్రంలో ఐదేళ్ల క్రితం వ్యవసాయ యాంత్రీకరణ పథకం నిలిచిపోయింది. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద నిధులను కేటాయిస్తున్నా మ్యాచింగ్ గ్రాంటుగా రాష్ట్రవాటా నిధులను విడుదల చేయకపోవడంతో ఇది అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ పథకంపై దృష్టి సారించారు. దీనికి కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో 26 కోట్ల రూపాయలు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 20 కోట్ల రూపాయలు జమ చేసింది. మొత్తం 46 కోట్ల రూపాయలతో యాంత్రీకరణ పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది.

**(DESK)**

--------------------------------

**పీఎం పోషణ్**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం- పీఎం పోషణ్ - పై పర్యవేక్షణ పెంచాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. తరచూ విద్యార్థులు కలుషిత ఆహారం బారినపడి ఆసుపత్రుల పాలవుతుండటం, వంట మహిళల బిల్లులు సకాలంలో అందడం లేదన్న విమర్శల నేపథ్యంలో ఆ పథకం అమలుకు

ప్రత్యేకంగా అదనపు డైరెక్టర్ పోస్టును సృష్టించి, మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించింది. రాష్ట్రంలో దాదాపు 26 వేల 519 ప్రభుత్వ పాఠశాలల్లో 17 లక్షల మంది విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించుకుంటున్నారు.

**(DESK)**

--------------------------------

**సీఎం నివాళి**

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ కేంద్ర మంత్రి జి.. వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఆనకు ఘనంగా నివాళులర్పించారు. ప్రజలు కాకా అని అభిమానంతో పిలిచే వెంకటస్వామి 1957-62, 1978-84 ఎమ్మెల్యేగాను, ఏడు సార్లు ఎంపీగాను ఎంపికయ్యారు. కేంద్ర కార్మిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

**డెస్క్**

----------------------

**వెంకటస్వామి**

కేంద్ర మాజీ మంత్రి జి వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఆయన చిత్ర పటానికి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా వెంకట స్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారనీ ఆయన అన్నారు.

**(PTC-RS)**

----------------------------------

**యాడ్ వెంకటస్వామి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు మండలాల్లో కూడా జీ. వెకంటస్వామి వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**పీటీసీ**

--------------------------

**అటవీ విస్తీర్ణం**

తెలంగాణలో 2021-23 మధ్యకాలంలో 100 పైగా చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణం తగ్గినట్లు కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ విడుదల చేసిన 'ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్-2023 వెల్లడించింది. ఆ నివేదిక ప్రకారం.. 2021లో 21 వేల 279 చదరపు కిలోమీటర్లు ఉన్న రాష్ట్ర అటవీ విస్తీర్ణం 2023 నాటికి 21 వేల 179 చదరపు కిలోమీటర్లకు కు తగ్గింది. 2021-23 మధ్యలో రాష్ట్రంలో 33 జిల్లాలకు గాను 13 జిల్లాల్లో అటవీ విస్తీర్ణం తగ్గింది..

**(DESK)**

---------------------

**కరీంనగర్ డీజీపీ**

కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఉమెన్ సెఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ జితేందర్ ప్రారంభించారు. పోలీస్ స్టేషన్, ఆసుపత్రి, న్యాయ సహాయం ఒకే చోట

అందేలా మహిలా స్నహా పూర్వక కేంద్రంగా దేశంలోనే తొలిసారిగా ఈ భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

**పీటీసీ/కరీంనగర్**

-----------------------

**ఉప రాష్ట్రపతి**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ పర్యటన ఈ నెల 25న మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికిలోని ఐసీఏఆర్-కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శిస్తారు. అక్కడ సేంద్రీయ విధానంలో సాగు చేస్తున్న 500 మంది రైతులతో ముఖాముఖిలో పాల్గొంటారు. ఉప రాష్ట్రపతి ఆ రాత్రి కన్హా శాంతివనంలో బస చేస్తారు.

**(DESK)**

---------------------

**ఫ్లోరోసిస్ సర్వే**

నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ పీడిత మర్రిగూడ మండలంలో ఫ్లోరోసిస్ సర్వే కొనసాగుతోంది.. ఇక్కడి భూగర్భ జలాల లో అత్యధిక స్థాయిలో ఫ్లోరైడ్ ఉండటం వల్ల ఇక్కడి ప్రజలు యవ్వనం లోనే వృద్ధాప్యంతో పాటు పలు శారీరక , మానసిక వ్యాధులకు గురవుతున్నారు. డీఎంహెచ్ఓ. డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బందికి ప్రత్యే క శిక్షణ ఇచ్చి క్షేత్రస్థాయిలో 18 గ్రామ పంచాయతీల్లో సర్వే నిర్వహిస్తున్నారు..

**(PTC-NLG)**

-------------------------

**ఇసుక**

నిర్మల్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతాలలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక త్రవ్వకాలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

**( PTC-NML)**

--------------------------

**మినీ జాబ్ మేళా**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కేంద్రంలో ఈ నెల 24వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ తెలిపారు

**(PTC-ASB)**

---------------------------

**స్కిల్స్ యూనివర్సిటీ**

యువతకు నైపుణ్య శిక్షణ కోసం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో మరో 4 కోర్సులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో సప్లై చైన్ ఎసెన్షియల్ సర్టిఫికేషన్, ఎగ్జిక్యూటివ్, బ్యాంకింగ్ - ఫైనాన్షియల్

సర్వీసెస్, ఇన్సూరెన్స్, ఫార్మా టెక్నీషియన్, లెన్స్కార్ట్ స్టోర్ అసోసియేట్ కోర్సులు ఉన్నాయి. అర్హత, ఆసక్తి గల నిరుద్యోగులు https:// yisu.in/ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చు

**(DESK)**

--------------------------

**సీఎం కప్ వాలీబాల్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సీఎం కప్ వాలీబాల్ పోటీలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో హోరా హోరిగా జరిగాయి. సిరిసిల్ల లోని మినీ స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో మహిళా విభాగంలో కరీంనగర్ జిల్లా జట్టు ప్రథమ, రాజన్న సిరిసిల్ల జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. పురుషుల విభాగంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రథమ, జగిత్యాల జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచాయి.

**(PTC-RS)**

---------------------------

**వాయుగుండం**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం క్రమంగా బలహీన పడుతున్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. అయితే దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో రేపటి వరకు తీరం వెంబడి ఈదురు గాలులు వీస్తాయని, వచ్చే 3 రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

**(DESK)**

--------------------------------------